క్లుప్తంగా

నేడు సాతులూరులో కావటి ఎన్నికల ప్రచారం

నాదెండ్ల: మండలంలోని సాతులూరు గ్రామంలో సోమవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగమనోహర్‌నాయుడు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి చెప్పారు. సాయంత్రం 5 గంటలకు జరిగే ప్రచార కార్యక్రమానికి నాయకులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

నేడు అచల దాసునాయన ఆరాధనోత్సవం



నాదెండ్ల: గణపవరం గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీ కృష్ణ ఆంజనేయ ఉపాసకులు అచల దాసునాయన స్వామి 85వ వార్షిక ఆరాధనోత్సవాలు సోమవారం జరగనున్నాయి. గత రెండు రోజులుగా మఠంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా, పారాయణం నిర్వహించారు. ఆదివారం గీతా పారాయణం నిర్వహించారు. సోమవారం ఉదయం సమాధి పూజ, పోతక వెంకట్రావుచే సంకీర్తన, మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివకేశవ గురూజీ ఆధ్యాత్మిక ప్రసంగం జరగనుంది. అనంతరం గ్రామంలో శోభాయాత్ర, దాసునాయన జెండా ఊరేగింపు నిర్వహించనున్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూతలపాటి హనుమాయమ్మ, కఠారి దాసునాయన, శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా ఈదమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో వేంచేసియున్న ఈదమ్మతల్లి ఆలయ 25వ వార్షికోత్సవాలు ఆదివారం నిర్వహించారు. గౌడ కులస్తుల కులదైవమైన ఈదమ్మతల్లి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలలో గౌడ కులస్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ఆవరణలో పొంగళ్ళు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు.

బుచ్చిపాపన్నపాలెంలో తిరునాళ్ల



రొంపిచర్ల: మండలంలో బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లి ఆలయ తిరునాళ్ళ మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ళను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో మహిళా భక్తులు పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారుభక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంతో పాటు పరిసర గ్రామస్తులు, మహిళలు, భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ కమి టీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె.పి.రవీంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార ఆదివారం తెలిపారు. వినుకొండ రోడ్డు ఆంజనేయస్వామి గుడి సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కోటప్పకొండ రోడ్డు ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

ప్రతీ అడుగు అభివృద్ధి కోసమే వేస్తా

- వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- 11వ వార్డులో ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా అపూర్వ ఆదరణ
- హారతులతో స్వాగతించిన మహిళలు



ప్రచార రథం పైనుంచి మాట్లాడుతున్న కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: నా ప్రతీ అడుగు నియోజకవర్గ అభివృద్ధి కోసమే వేస్తానని.. నా లక్ష్యం వైఎస్సార్ సీపీ విజయపతాకం రెపరెపలాడించడమేనని పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని 11వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. వార్డుకు విచ్చేసిన కావటిని పార్టీ నాయకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. మొమిన్ బజారు, వేలూరు రోడ్డు, కబేళ బజారు, క్రీస్తుకాలనీ, రూత్ డైక్‌మెన్ నగర్‌లలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రజలకు చేసిన మేలు, అభివృద్ధి కార్యక్రమాలను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎందుకు చేయలేకపోయారో చెప్పాలన్నారు.

జగనన్న పాలనలో దేశచరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించారన్నారు. పట్టణంలో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వాటిలో 16 మంది వివిధ శాఖలకు సంబంధించిన పనులు చేసేలా సిబ్బందిని, ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి ముంగిటకే చేర్చే విధంగా వలంటీర్ వ్యవస్థను రూపొందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనాడు ఠంచన్‌గా అవ్వా తాతలకు పెన్షన్ ఇంటికే తెచ్చి వలంటీర్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల రూపరేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. పేదల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వార్డుల్లోనే వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేశారన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రసవం తర్వాత ఇంటికి క్షేమంగా చేర్చేందుకు 102 వాహనం తల్లి బిడ్డల ఎక్స్‌ప్రెస్, అత్యవసర సమయాలకు 108, దీర్ఘకాలిక రోగులకు క్షేత్రస్థాయిలోనే వైద్య చికిత్సలు, ఉచిత మందుల పంపిణీకి 104 వాహన సేవల్ని ఉచితంగా అందించిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై మీ పవిత్రమైన రెండు ఓట్లను వేసి చిలకలూరిపేట ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా పి అనిల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనకు అండగా నిలుస్తున్న పేట ప్రజలను మరువని, నియోజకవర్గ అభివృద్ధికి సర్వాత్ర కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ మానుకొండ మాధవిరెడ్డి, జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, మైనార్టీ నాయకులు సయ్యద్ బషీర్‌మేస్త్రి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్న, మారుబోయిన నాగరాజు, నాయకులు కల్లి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అహమ్మద్, ఖాజావలి, మానుకొండ అక్కిరెడ్డి, దేవగిరి శ్రీనివాసరెడ్డి, ఆసీఫ్, వలి, కరీముల్లా, సలీం, సయ్యద్ జమీర్, అరాఫత్, దిల్‌సే ఫౌండేషన్ బుజ్జి, మహబు సుభాని, దాసు, గురవయ్య, సుభాని, ఏలియా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి అండగా నిలబడండి



కారుమంచి ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని కారుమంచి గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తత స్థాయిలో ప్రచారం ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో జరిగిన అభివద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురును అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, బొల్లా స్వప్న, మణికుమారి,గంగాధర్, మండల కన్వీనర్ భీమని అంకారావు, వుట్ల సుబ్బారావు, కావూరి మాబు సుభానయ్య, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కుటుంబంలోకి పలువురు చేరిక

రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వెళ్లిన డాక్టర్ గోపిరెడ్డికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాలుగు కుటుంబాలు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిచ్చారు. పార్టీలో చేరినవారిలో కడియం సాంబయ్య, ఇందిర, ఆంజలి తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి గ్రామంలో తిరిగి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సీఆర్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ భేటీ



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

నాదెండ్ల: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి గణపవరం చుండి రంగనాయకులు పాలిటెక్నిక్ కళాశాల వేదికైంది. ఈ కళాశాలలో 1999 నుంచి 2002 వరకూ డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశానికి కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారధి, ప్రిన్సిపల్ పి.లక్ష్మీరాజ్యాం, డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, నాటి అధ్యాపకులు ఆంజనేయులు, గౌస్‌లాజం, రాజశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, మధుసూదనరావు, శ్రీనివాసరావు, వీరబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. వీరిని శాలువాలు, పూలమాలలతో పూర్వ విద్యార్థులు సత్కరించారు. కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారధి మాట్లాడుతూ, తమ కళాశాలలో చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో విజేతలుగా ఎదగటం కళాశాలకే కాక, ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. ముందుగా తమతో విద్యాభ్యాసం చేసిన పలువురు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మృతిపట్ల మౌనం పాటించారు. అనంతరం విద్యార్థులు వ్యక్తిగత పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం విదేశాల్లో స్థిరపడిన విద్యార్థులు రాలేకపోయారని, త్వరలో హైదరాబాద్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వి.నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న వారు, స్వంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు, సంస్థలు నడుపుతున్న వారు మాట్లాడారు. సాయంత్రం వరకూ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా గడిపారు. కార్యక్రమంలో ఈసీ, మెకానికల్, సివిల్ బ్రాంచీల విద్యార్థులు పాల్గొన్నారు.

మదమంచిపాడులో ఘనంగా తిరునాళ్ల



స్వామి వారి దేవాలయంలో భక్తుల కోలాహలం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న హిమాలయ గురూజీ

వినుకొండ(నూజెండ్ల): రూరల్ మండల పరిధిలోని మదమంచిపాడు గ్రామంలో వెలసిన వీరాంజనేయస్వామి వారి తిరునాళ్ల ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయాన్నే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ జక్కిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తిరునాళ్ల సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. నల్లూరి దామోదరరావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హిమాలయ గురూజీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి కూడా భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఉప్పరపాలెంలో కార్డెన్ సెర్చ్



కార్డెన్ సెర్చ్‌లో పాల్గొన్న బీఎస్ఎఫ్ సిబ్బంది

యడ్లపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గొడవలకు తావిచ్చే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల్లో చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవంటూ చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎలాంటి రికార్డులు లేని 11 ద్విచక్ర వాహనాలను గ్రామస్తుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక గ్రామాల్లో చేపట్టిన సెర్చ్ నిర్వహించినట్లు వెల్లడించారు.

విజయోస్తు.. మనోహరా..



చిలకలూరిపేట పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న కావటి మనోహర నాయుడికి ఓ అవ్వ పూలదండ వేసి తన అభిమానాన్ని చూపింది. వార్డులోకి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న అవ్వ పూలదండ సిద్ధం చేసి తన అభిమాన నేత, ముఖ్యమంత్రి జగనన్న ప్రతినిధిగా వచ్చిన కావటికి ఆ దండ వేసి విజయోస్తు అంటూ దీవించింది. ఆమె వాత్సల్యానికి ముగ్ధుడయ్యారు కావటి. –చిలకలూరిపేట

బాబు నైజం మోసం .. జగనన్న నైజం విశ్వసనీయత

- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్
- పవిత్ర గ్రంథంలా మేనిఫెస్టో అమలు
- ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు
- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మేనిఫెస్టోపై ప్రెస్‌మీట్

చిలకలూరిపేట: మోసం బాబు నైజం అని..నిజాయితీ సుపరిపాలన అందించడం సీఎం వైఎస్ జగన్ నైజం అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుతో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ శుష్క వాగ్దానాలు చేయడం..అధికారం రాగానే అవన్నీ గాలికి వదలివేయడం చంద్రబాబుకు అలవాటే అన్నారు. ఏదైతే ప్రజలకు మేనిఫెస్టోలో చెప్పామో, దానిని తుచ తప్పకుండా వందశాతం అమలు చేయడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకతకు నిదర్శనం అన్నారు.

పవిత్ర గ్రంథంలా అమలు: కావటి మనోహర్ నాయుడు

మేనిఫెస్టోను ఓ పవిత్ర గ్రంథంలా భావించి చిత్తశుద్ధితో అమలు చేసి రాష్ట్ర ప్రజలు గుండెల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓ సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన తొలినాళ్లలో రాష్ట్ర విభజన, కేంద్రం సహకారం లేకపోవడం, కోవిడ్ విపత్తు విజృంభణతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏర్పడినా ప్రజా సంక్షేమాన్ని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనుకాడని ప్రజానాయకుడు సీఎం వైఎస్ జగన్ అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి నవరత్న సంక్షేమం 2.0 మేనిఫెస్టోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్‌సైదా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తదితరులు ఉన్నారు.



మేనిఫెస్టో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు

నేడు లీగల్ సెల్ ఆత్మీయ సమావేశం

నరసరావుపేట: ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుల కార్యాలయం ఆదివారం తెలియచేసింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు. కావున లీగల్ సెల్ సభ్యులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

క్లుప్తంగా

ఘనంగా ఈదమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో వేంచేసియున్న ఈదమ్మతల్లి ఆలయ 25వ వార్షికోత్సవాలు ఆదివారం నిర్వహించారు. గౌడ కులస్తుల కులదైవమైన ఈదమ్మతల్లి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలలో గౌడ కులస్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ఆవరణలో పొంగళ్ళు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బుచ్చిపాపన్నపాలెంలో తిరునాళ్ల



రొంపిచర్ల: మండలంలో బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లి ఆలయ తిరునాళ్ళ మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ళను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో మహిళా భక్తులు పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంతో పాటు పరిసర గ్రామస్తులు, మహిళలు, భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె.పి.రవీంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార ఆదివారం తెలిపారు. వినుకొండ రోడ్డు ఆంజనేయస్వామి గుడి సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కోటప్పకొండ రోడ్డు ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

ఉప్పరపాలెంలో కార్డెన్ సెర్చ్



యడ్లపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గొడవలకు తావిచ్చే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల్లో చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవంటూ చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎలాంటి రికార్డులు లేని 11 ద్విచక్ర వాహనాలను గ్రామస్తుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక గ్రామాల్లో చేపట్టిన సెర్చ్ నిర్వహించినట్లు వెల్లడించారు.

నేడు లీగల్ సెల్ ఆత్మీయ సమావేశం

నరసరావుపేట: ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుల కార్యాలయం ఆదివారం తెలియచేసింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు.

విద్యకు ప్రాధాన్యతనిచ్చే జగనన్నను ఆదరించాలి

- ఎస్ఎస్ఎన్ కళాశాలలో పర్యటించి క్రీడాకారులను కోరిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- క్రీడాకారులతో కలిసి టెన్నిస్, షటిల్ ఆడిన ఎమ్మెల్యే



ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డిని సత్కరించిన టెన్నిస్ క్రీడాకారులు

నరసరావుపేట: రాష్ట్రంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్‌పై మంచి దృక్పథం గల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు పలికి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం ఎస్ఎస్ఎన్ కళాశాలలో పర్యటించారు. ఇండోర్ స్టేడియం, బయట క్రీడా ప్రాంగణాల్లో షటిల్, టెన్నిస్ కోర్టుల్లో ఆడుతున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తాను కొద్దిసేపు వారితో కలిసి ఆ రెండు ఆటలను ఆడారు. అక్కడనే ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వచ్చిన వారితోను, కరాటే, కుంగుఫూ, కర్రసాము నేర్పించే బుడోఖాన్ ప్రతినిధులతో మమేకమయ్యారు. వైఎస్సార్‌సీపీ తరపున పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, తనకు మద్దతు తెలియచేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా కళాశాల ప్రతినిధులు, ఇనస్ట్రక్టర్లు, క్రీడాకారులు డాక్టర్ గోపిరెడ్డికి శాలువా కప్పి సత్కరించారు.

పార్టీలో చేరిన పూనూరి సౌజన్య

ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీలో చేరిన పూనూరి సౌజన్యకు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరక్టర్ ఎస్.సుజాతాపాల్, పూనూరి రంగారెడ్డి పాల్గొన్నారు.



పూనూరి సౌజన్యకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

21వ వార్డులో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రచారం

ఏపీఐఐసీ డైరెక్టర్ కాకుమాను సదాశివరెడ్డి ఆదివారం సాయంత్రం పట్టణంలోని 21వ వార్డులో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్లగా చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియచేసే కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనీల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ కరిముల్లా, వార్డు నాయకులు పాల్గొన్నారు.



రామిరెడ్డిపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఏపీఐఐసీ డైరెక్టర్ సదాశివరెడ్డి, నాయకులు

ఆటో కార్మికులకు సదుపాయాలు కల్పిస్తాం

యజమానులు, డ్రైవర్ల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: ఆటో కార్మికులకు కావల్సిన సదుపాయాలను తప్పకుండా కల్పించి ఆదుకోవటమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అరండల్‌పేటలో నిర్వహించిన కారు, ఆటో, టిప్పర్, లారీ యజమానులు, డ్రైవర్లు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని కార్మికుల కోసం ఆటో నగర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 20 ఎకరాల ప్రభుత్వ భూమి సేకరించటం జరిగిందని, మరో 20 ఎకరాల ప్రైవేటు భూమి దొరకగానే ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మానిఫెస్టో ప్రకారం డ్రైవర్లకు రూ.10 లక్షల బీమా, ఆయా వాహనాల కొనుగోలుకు ఆరుశాతం వడ్డీ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. అలాగే పట్టణంలో పల్నాడు బస్టాండ్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ విభాగం అధికారులతో మాట్లాడి ఆటోస్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా అందరినీ ఆదుకుంటామని చెప్పారు. ఏ సమస్యలు ఉన్నా తనను నేరుగా కలవొచ్చని సూచించారు. అసోసియేషన్ ద్వారా అందరికీ ఇళ్లపట్టాలు అందజేసి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపడతామన్నారు. నియోజకవర్గం నుంచి పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, తనకు మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఐయం.స్వామి మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పడిన 75 ఏళ్లలో తొలిసారిగా ఎంపీగా ఒక బీసీ అభ్యర్థిని నిలబెట్టారని, అలాగే గత పదేళ్ల నుంచి అందరివాడుగా పనిచేస్తూ అసెంబ్లీకి హ్యాట్రిక్ విజయం కోసం పోటీచేస్తున్న డాక్టర్ గోపిరెడ్డిని మద్దతు పలికి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్ ట్రావెల్స్ అధినేత తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మన వర్గానికి చెందిన టిప్పర్ డ్రైవర్‌కు రాయలసీమలోని మడకశిర అసెంబ్లీ సీటు ఇస్తే చంద్ర బాబు నాయుడు అవహేళన చేశాడన్నారు. ప్రతిచోట వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి అతనికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆటో వర్కర్లు ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువతో సన్మానించారు. జమ్ముల రాధాకృష్ణ, నవులూరి అంజిరెడ్డి, బొగ్గరం మూర్తి, పాదిలే ఖాజా, మల్లెల అశోక్, నరేష్, కరిముల్లా, తమ్మినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఆటో యజమానులు, డ్రైవర్లతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

జగనన్న కుటుంబంలోకి పలువురు చేరిక

రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వెళ్లిన డాక్టర్ గోపిరెడ్డికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాలుగు కుటుంబాలు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిచ్చారు. పార్టీలో చేరినవారిలో కడియం సాంబయ్య, ఇందిర, ఆంజలి తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి గ్రామంలో తిరిగి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రచారం కార్యక్రమంలో డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, కురుగుంట శ్రీనివాసరెడ్డి, పడాల సాంబశివారెడ్డి, డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, చపారపు గోపాల్‌రెడ్డి, పచ్చవ రవీంద్ర బాబు, పల్లి ఓబుల్‌రెడ్డి, గుండాల వెంకటేష్, పడాల చక్రారెడ్డి, గాదె రామిరెడ్డి, మోతుకూరి వెంకటేష్, కోడూరి వెంకటేశ్వరెడ్డి, గ్రామ నాయకులు, పలువురు కార్యకర్త అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో డాక్టర్ గోపిరెడ్డి

సీఎం జగన్ ముస్లిం రిజర్వేషన్ కొనసాగిస్తారు

- కండువాలను కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి
- పార్టీలో చేరిన 12, 31, 32 వార్డులకు చెందిన 150 కుటుంబాలు



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: మహానేత వైఎస్సార్ ముస్లిం సోదరులకు కల్పించిన నాలుగుశాతం రిజర్వేషన్‌ను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తారని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ఆదివారం ప్రకాష్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో 12, 31, 32 వార్డులకు చెందిన 150 కుటుంబాల వ్యక్తులు మాజీ కౌన్సిలర్ షేక్ సుభాని, పీర్‌బాషాల ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీలను వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ అమలౌతున్న సంక్షేమ పథకాలతో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలో చేరటం చాలా సంతోషమని, పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలియ చేశారు. రానున్న రోజుల్లో వీరందరికీ సీఎం జగన్ మంచి భవిష్యత్ ఇస్తారన్నారు. ముస్లింలకు అమలు చేస్తున్న నాలుగుశాతం రిజర్వేషన్‌ను టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తీసివేసే ఆలోచనలో ఉందన్నారు. సీఏఏ, ఎన్ఆర్‌సీ చట్టాలను రాష్ట్రంలో అమలు కానీయకుండా మైనార్టీల రక్షణ, సంక్షేమం కోసం పాటుపడతామని అన్నారు. 32వ వార్డు ఇన్‌చార్జి షేక్ నాగూల్‌మీరా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తిరునాళ్ల



వినుకొండ(నూజెండ్ల): రూరల్ మండల పరిధిలోని మదమంచిపాడు గ్రామంలో వెలసిన వీరాంజనేయస్వామి వారి తిరునాళ్ల ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయాన్నే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ జక్కిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తిరునాళ్ల సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. నల్లూరి దామోదర రావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హిమాలయ గురూజీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో దర్శించుకున్నారు.

బాబు నైజం మోసం .. జగనన్న నైజం విశ్వసనీయత

మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట: మోసం బాబు నైజమని.. నిజాయితీ సుపరిపాలన అందించడం సీఎం వైఎస్ జగన్ నైజం అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుతో కలిసి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ శుష్క వాగ్దానాలు చేయడం..అధికారం రాగానే అవన్నీ గాలికి వదలివేయడం చంద్రబాబుకు అలవాటేఅన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్‌సైదా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు.

నల్లగార్లపాడులో గోపిరెడ్డి ప్రచారం



నల్లగార్లపాడులో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, పార్లమెంట్ సభ్యుడిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో పర్యటించి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, జిల్లా పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, చపారపు గోపాల్‌రెడ్డి, పిల్లి ఓబుల్‌రెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, ఉత్తమ్‌రెడ్డి, బత్తుల రామకృష్ణ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వంటి వ్యక్తి అధికారానికి అనర్హుడు

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాచవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చంపేస్తే ఎవరు అడ్డం వస్తారని ప్రజలను రెచ్చగొట్టిన నారా చంద్రబాబునాయుడుపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం మండలంలోని మాచవరం గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు మాటలు వింటుంటే అతని మతి స్థిమితం తప్పిందని పిస్తుందన్నారు. 40 ఏళ్లపాటు రాజకీయాల్లో ఉంటూ ఒక సీఎం గురించి ఈవిధంగా మాట్లాడటం అతని నీచత్వం తెలియచేస్తుందన్నారు. విజయవాడలో తలకు రాయి తగిలి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందని వస్తున్న వార్తల నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ఇంకా దాడిచేయాలని ఉసిగొల్పుతున్నట్లుగా ఉన్నాయన్నారు. ఇటువంటి వ్యక్తి అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమాత్రం మంచి జరగదన్నారు. పేదలు కష్టాలు తొలగి బ్రహ్మాండంగా జీవించాలంటే సీఎంగా మళ్లీ జగన్ కావాలన్నారు.

సీఆర్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ భేటీ



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

నాదెండ్ల: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి గణపవరం చుండి రంగనాయకులు పాలిటెక్నిక్ కళాశాల వేదికైంది. ఈ కళాశాలలో 1999 నుంచి 2002 వరకూ డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశానికి కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారథి, ప్రిన్సిపల్ పి.లక్ష్మీరాజ్యాం, డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, నాటి అధ్యాపకులు ఆంజనేయులు, గౌస్‌లాజం, రాజశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, మధుసూదనరావు, శ్రీనివాసరావు, వీరబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. వీరిని శాలువాలు, పూలమాలలతో పూర్వ విద్యార్థులు సత్కరించారు. కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారథి మాట్లాడుతూ, తమ కళాశాలలో చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో విజేతలుగా ఎదగటం కళాశాలకే కాక, ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. ముందుగా తమతో విద్యాభ్యాసం చేసిన పలువురు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మృతిపట్ల మౌనం పాటించారు. అనంతరం విద్యార్థులు వ్యక్తిగత పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం విదేశాల్లో స్థిరపడిన విద్యార్థులు రాలేకపోయారని, త్వరలో హైదరాబాద్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వి.నాగేశ్వరరావు తెలిపారు.